ప్రజాశక్తి
మంగళవారం 13 ఆగస్టు 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

స్ఫూర్తిప్రదాత స్వామి వివేకానంద : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు :యువతకు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద అని కలెక్టర్ ఒ. ఆనంద్ కొనియాడారు. సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వామి వివేకానంద చిత్రపటానికి కలెక్టర్ ఆనంద్ ఇతర అధి..కారులతో కలిసి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ స్వామి వివేకానంద ప్రభోదాలు నిత్య నూతనమనానరు. అన్ని తరాల వారికి, అన్ని వయసుల వారికి అనుసం "జేయమ న్నారు. కార్పొరేషన్ కమిషనర్, ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ సూర్య తేజ, అడిషనల్ ఎస్పి సిహెచ్. సౌజన్య, డిఆర్ఒ లవన్న, జిల్లా బిసి సంక్షేమ అధికారి వెంకటయ్య ఉన్నారు.

వివేకానంద స్వామి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న కలెక్టర్ ఓ ఆనంద్

గురుకులాల్లో దినదిన 'గండం'..!

- ఉద్యోగులకు వేతనాల వెతలు
- సప్లయ్ ఆపేస్తామంటున్న వెండర్లు
- అప్పులు చేస్తున్న ప్రిన్సిపల్స్ , కలెక్టరు పైనే భారం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎన్నో ఏళ్ల నుంచి నడుపుతోన్న గురుకులాల్లో ప్రస్తుతం అప్పులు ఇబ్బందులు పెడుతున్నాయి. విద్యార్థులకు మంచి విద్య, భోజనం, వసతి, ఏర్పాటు చేసి, సుశిక్షితులైన అధ్యాపకులను ఏర్పాటు చేసి మంచి విద్యను అందిస్తున్నారు.. జిల్లా వ్యాపితంగా 28 గురుకుల పాఠశాలలు, కళాశాలున్నాయి. ఇందులో సుమారు 1500 మంది వరకు విద్యార్థులున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం, కేంద్రం 60 శాతం నిధులు ఖర్చు చేస్తుంది.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా ఒకటో తేదీ జీతాలు చెల్లిస్తామని, గత ప్రభుత్వంలా కాదంటూ చెబుతోన్న మాట నీటి మూటలుగానే కనిపిస్తున్నాయి. జిల్లా వ్యాపితంగా గురుకుల పాఠశాలలు, కళాశాల్లోని ఉద్యోగులు, సిబ్బందికి మూడు నెలల జీతాలు అందలేదు. కురగాయలు, గ్యాస్, పప్పులు ఇతర వస్తువులు పంపిణీ చేస్తున్న వెండర్లకు ఐదు నెలలుగా బిల్లులు రావడం లేదు. . ఇక మేం సప్లయ్ చేయలేమంటూ కొందరు వెండర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్లు ప్రత్యేక చొరవతీసుకొని నడిపిస్తున్నారు. ప్రభుత్వం నుంచి నిధులు రాక పోవ డంతో ప్రిన్సిపల్స్ అప్పులు చేసి, నడిపిస్తు న్నారు. పిల్లలు ఎక్కడ ఇబ్బందులు పడతారోనని ఆందోళన చెందుతున్నారు.

జిల్లా వ్యాపితంగా 28 గురుకుల పాఠశాలు, కాలేజీలు నిర్వహి స్తున్నారు. ఇందులో బిసి (జ్యోతిరావు పూలే) గురుకుల పాఠశాలలు 4, ఎస్సి (అంబేద్కర్) గురుకుల పాఠశాలలు 15 ఎస్టి గురుకుల పాఠశాలలు 3, జనరల్ (ఒసి) 6 నడుస్తున్నాయి. ఒక్కో పాఠశాల, కళాశాల్లో సుమారు 500 నుంచి 650 మంది విద్యార్థులున్నారు. ప్రతి గురుకులంగా 30 నుంచి 50 మంది ఉద్యోగులు, సిబ్బంది పనిచేస్తున్నారు. జిల్లాలో 200 మంది పనిచేస్తున్నారు. గతంలో ప్రతి నెలా కాస్మోటిక్, రెండు,మూడు నెలలకు వెండర్లు బిల్లులు, ఆలస్యంగానైనా ఉద్యోగులకు జీతాలు వచ్చేవి. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతినెలా ఒకటో తేదీ జీతాలు చెల్లిస్తామని ప్రకటించింది. అన్ని కళాశాలలకు ప్రతి నెలా ఒకటో తేదీ జీతాలు చెల్లిస్తున్నారు. గురుకులాల్లో మాత్రం మూడు నెలలుగా జీతాలు రావడం లేదు. వెండర్లకు ఐదు నెలల బిల్లులు



రాపూరులోని గురుకుల పాఠశాల (ఫైల్)

పెండింగ్‌లో ఉన్నాయి. ఇదిగో, అదిగో బడ్జెట్ లేదు. అంటూ ఉన్నతాధికారులు చెబుతుండడంతో ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి నెలా విఎంఐలు, ఖర్చులున్నాయని, మాకు జీతాలు రాకపోతే ఎలా జీవించాలంటున్నారు. వెండర్లు అయితే అప్పులు తెచ్చి గురుకులాలకు పప్పులు, గ్యాస్, కూరగాయాలు సరఫరా చేస్తున్నామని దుకాణాల్లో అప్పులు ఇవ్వడం లేదని వాపోతున్నారు. ప్రభుత్వం బిల్లులు ఇవ్వకపోతే సప్లయ్ నిలిపేస్తామని చెబుతున్నారు. విద్యార్థులు అప్పుడప్పుడు ఆందోళన చెందుతున్నారు. విద్యార్థులకు ఇబ్బందులు తెలియకుండా ప్రిన్సిపల్స్ అప్పులు చేస్తూ జాగ్రత్తలు తీసుకుంటున్నారు. పరిస్థితి ఇలానే ఉంటే ఎప్పుడైనా సప్లయ్ నిలిచిపోయే అవకాశాలు కనిపిస్తున్నాయి.

28 గురుకులాల్లో దినదిన గండం...!

జిల్లాలోని 28 గురుకులాలున్నాయి. ఇక్కడ దినదిన గండంగా సాగుతోంది. ఓ వైపు ఉద్యోగుల జీతాలు, మరోపక్క వెండర్లు ఖర్చులు రాకపోవడంతో ఇప్పుడా, అప్పుడా అంటూ ఆందోళన చెందుతున్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో నార్త్ ఆము లూరు, మహ్మదాపురం, గొలగమూడి, కలిగిరిలో ఉన్నాయి. జనరల్ నెల్లూరు, ఆత్మకూరు, గండిపాళెం, తుమ్మలపెంట, వెంకటగిరి, చిలమాను చేను, ఉన్నాయి. గిరిజన గురుకులాలు చిట్టేడు, కొడవ లూరు, సోమశిలలో నిర్వహిస్తున్నారు. ఎస్‌సి గురుకులాలు 15 వరకు ఉన్నాయి. ఇందులో నాయుడుపేట, చిల్లకూరు, ముత్తుకూరు, కోట, మూలపడవ, డక్కిలి, రాపూరు, సూళ్లూరుపేట, బుచ్చి, సర్వేపల్లి, సంగం, పుదూరు, ఆదూరుపల్లి, బొగోలు ప్రాంతాల్లో నిర్వహిస్తున్నారు. ఇక్కడ సజావుగా సాగాలంటే జీతాలు, నిధులు ఇవ్వాల్సి ఉంటుంది. ప్రభుత్వం చొరవ తీసుకొని సమస్య పరిష్కరించకుంటే విద్యార్థులకు చదువుకు ఇబ్బంది కలిగే అవకాశం ఉంది. ఆదిశగా అధికారులు చర్యలు తీసుకోవాల్సి ఉంది.

ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

ర్యాగింగ్ నివారణకు చర్యలు

ప్రజాశక్తి -వెంకటాచలం :యూనివర్సిటీ ర్యాగింగ్ నివారణకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వివిఎస్‌యు ఇన్‌ఛార్జ్ ఉపకులపతి ఎస్ విజయ భాస్కర్‌రావు తెలిపారు. మండలం లోని కాకుటూరులో ఉన్న విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో సోమవారం యాంటీ ర్యాగింగ్ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజయభాస్కర్ రావు మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలన్నారు. విశ్వ విద్యాలయంలో ర్యాగింగ్ నియంత్రణకు యాంటీ ర్యాగింగ్ కమిటీ, యాంటీ ర్యాగింగ్ స్క్వాడ్ నిరంతరం పనిచేస్తున్నాయన్నారు. సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులతో సఖ్యతతో మెలగాలని సూచించారు. విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ కె. సునీత మాట్లాడుతూ ర్యాగింగ్‌కు గురికావడం గమనిస్తే లేదా స్వయంగా బాధితులైతే, వెంటనే యాంటీ ర్యాగింగ్ కమిటీకి లేదా విద్యాసంస్థ యాజమాన్యానికి సమాచారాన్ని ఇవ్వాలన్నారు .విద్యార్థుల చేత చేత ర్యాగింగ్‌కు పాల్పడబోమని ప్రతిజ్ఞ చేయించారు. కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సిహెచ్. విజయ, కోఆర్డినేటర్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ హనుమారెడ్డి, డిప్యూటీ వార్డెన్స్ డాక్టర్ మణికంఠ, డాక్టర్ త్రివేణి, డాక్టర్ శ్రీ కన్యారావు, చీఫ్ వార్డెన్ ఆచార్య సుజా ఎస్. నాయర్ పాల్గొన్నారు.

యాష్‌పాండ్ దుర్ఘటనలో నష్టపోయిన

రైతులకు పరిహారం అందజేయాలి

ఏపి జెన్కో ఎదుట సిపిఎం ధర్నా

ప్రజాశక్తి-నెల్లూరు : ముత్తుకూరు మండలం, నేలటూరు గ్రామ పరిధిలోని ఏపి జెన్కో యాష్‌పాండ్ కట్టకు గండిపడి పంట పొలాలు, రొయ్యల చెరువులు ధ్వంసమైన కారణంగా నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 3 లక్షల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం డిమాండ్ చేసింది. సోమవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఏపి జెన్కో థర్మల్ విద్యుత్ కేంద్రం గేటు ఎదుట బాధిత రైతులతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ యాష్‌పాండ్ కారణంగా నష్టపోయిన రైతు కుటుంబాలను ఆదుకోవాల నానరు. యాష్‌పాండ్ చుట్టూ ఉన్న గ్రామాల ప్రజలకు 25 వేల చొప్పున నష్టపరిహారం అందజేయాలన్నారు. దేవర దిబ్బ గిరిజన కాలనీ, నేలటూరు హరిజనవాడ , నేలటూరు పాలెం గ్రామాలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. గతంలో భూములు కోల్పోయిన బాధితులకు జెన్కోలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని పైనాపురం దేవర దిబ్బ మిట్టపాలెం, నేలటూరి గ్రామస్తులు డిమాండ్ చేశారు. అనంతరం ఏపి జెన్కో థర్మల్ విద్యుత్ కేంద్రం తాత్కాలిక సిఈకి వినతిపత్రం అందజేశారు.

జెన్కో ఎదుట ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

ఈ సమస్యలను పరిష్కరించేందుకు తనకు అధికారం లేదని, రెగ్యులర్ సిఈగా ఓ అధికారి బాధ్యతలు స్వీకరిస్తారని, వారి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోగుల శ్రీనివాసులు, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం అంకయ్య టిపి గూడూరు మండల కార్యదర్శి వేగూరు వెంకయ్య ,కాల్తి రెడ్డి రమణయ్య, పార్టీ ముత్తుకూరు మండల కమిటీ సభ్యులు పట్టపు జయరామయ్య, షేక్ మస్తాన్, పెదకల శ్రీనివాసులు, కల్లూరు నాగరాజు, రైతుసంఘం నాయకులు గోడ మల్లి కొండయ్య, బ్రహ్మదేవ మోహన్ రావు, పి. నజీర్ భాష సలాం, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి దుంపల ఏడుకొండలు , పైనాపురం గ్రామ పెద్దలు దాసరి వెంకయ్య,పెడతాల నరసింహులు, బాలయ్య ,మల్లికార్జున పాల్గొన్నారు.

ఉపరాష్ట్రపతి పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు

ప్రజాశక్తి-నెల్లూరు

భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ జిల్లా పర్యటనకు ప్రోటోకాల్ నిబంధనల మేరకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఒ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈనెల 17న భారత ఉపరాష్ట్రపతి జిల్లా పర్యటన సందర్భంగా సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమావేశమయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ ఉప రాష్ట్రపతి పర్యటన కార్యక్రమం ఎటువంటి లోటుపాట్లు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఉపరాష్ట్రపతి కార్యాలయ కార్యదర్శి ఆమోదం పొందిన కార్యక్రమం మేరకు ఎక్కడా ఎటువంటి మార్పులకు అవకాశం లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. కార్పొరేషన్ కమిషనర్, ఇంచార్జ్ జాయింట్ కలెక్టర్ సూర్య తేజ, అడిషనల్ ఎస్పీ సౌజన్య, డి ఆర్ ఓ లవన్న, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

'ఉపాధ్యాయుల సర్దుబాటు' బహిష్కరణ

ఫోఫ్టో ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో మిగులు ఉపాధ్యాయులను సర్దుబాటు చేసేందుకు తీసుకున్న నిర్ణయాలను ఫ్యాఫ్టో ఆధ్వర్యంలో(ఉపాధ్యాయ సంఘాలు) ఉపాధ్యాయులు వ్యతిరేకిస్తూ సోమవారం నిర్వహించాల్సిన పని సర్దుబాటు కౌన్సిలింగ్ కార్యక్రమాన్ని బహిష్కరించాయి. ఉపాధ్యాయ సంఘాల నాయకులు మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకు వచ్చిన జిఒ నెంబర్ 117 ప్రకారం చేయటం వల్ల పాఠశాలలలో టీచర్లు లేకుండా పోవడం, తద్వారా ప్రభుత్వ బడుల్లో పిల్లలు చేరకుండా పోవటం ఆ మేరకు పేద విద్యార్థులకు బడి దూరం అవుతున్నారన్నారు. 2020లో ఇచ్చినటువంటి జిఒ నెంబర్ 53 ప్రకారం ఉపాధ్యాయుల పని సర్దుబాటు కార్యక్రమం చేయమని ప్రభుత్వాన్ని కోరామన్నారు. ఉన్నత పాఠశాలలో సబ్జెక్టు టీచర్లను కొనసాగించాలన్నారు. యుటిఎఫ్ ఎపిటిఎఫ్(1938) బిటిఎ,ఎస్‌టియు, ఎపిటిఎఫ్(257) డిటిఎఫ్ తదితర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో నెల్లూరు డివిజన్ పరిధిలోని డాక్టర్లకు, సూపర్‌వైజర్లకు, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం (ఆర్ఐ) పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమం డిఎంహెచ్ఒ డాక్టర్ ఎం. పెంచలయ్య ఆధ్వర్యంలో నిర్వహించగా జిల్లాలోని ఆత్మకూరు, కావలి, కందుకూరు, నెల్లూరు డివిజన్ పరిధిలోని వైద్యాధికారులకు, సూపర్వైజర్లు పాల్గొన్నారు. జిల్లా లెప్రసీ మరియు క్షయ నివారణ అధికారి డాక్టర్ ఖాదర్ వలీ, జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారిణి డాక్టర్ ఏ ఉమామహేశ్వరి, వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ సర్వలెన్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మోనిక స్టిఫీ థామస్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిఎంహెచ్ఒ పెంచలయ్య

ప్రభుత్వ భూమిని కాపాడండి..

ప్రజాశక్తి-నెల్లూరు

వైసిపికి చెందిన నాయకుల అండదండలతో ప్రభుత్వానికి చెందిన ఆర్అండ్‌బి, ఇరిగేషన్ శాఖ పరిధిలోని భూమిని కబ్జా చేసి తన కుటుంబానికి చెందిన ఆస్థిగా రిజిస్ట్రేషన్ చేసుకోని ప్రభుత్వ ఉద్యోగి, 9వ బెటాలియన్‌కు చెందిన పోలీసు అధికారి బెల్లంకొండ గురవయ్య అనుభవిస్తున్నారని, జిల్లా అధికారులు విచారణ చేపట్టి ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ 17వ డివిజన్ పరిధిలోని గుండ్లపాళెం ప్రాంతానికి చెందిన మల్లె సింహగిరి అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతిపత్రం అందజేశారు.

పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి :ఐద్వా

ప్రజాశక్తి-నెల్లూరు

వైఎస్ఆర్ నగర్ ఐద్వా ఆధ్వర్యంలో పలువురు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీలు అందజేశారు. వైఎస్ఆర్ నగర్‌లో బాడుగ ఇంట్లో నివాసం ఉంటున్న తమకు ప్రభుత్వం సొంత ఇంటి స్థలం కేటాయించాలంటూ పలువురు వినతిపత్రం అందజేశారు. ఐద్వా నాయకులు మాట్లాడుతూ సొంత ఇల్లు లేని పేదలకు ప్రభుత్వం ఇల్లు స్థలం కేటాయిస్తుందంటూ చేసిన హామీ మేరకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. ఐద్వా కార్యదర్శి రత్నమ్మ కమిటీ సభ్యులు హేమలత శాంతి బీబీజాన్ స్థానిక మహిళలు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి -నెల్లూరు :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు అందించే అర్జీల పరిష్కారంలో అలసత్వం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని కలెక్టర్ ఆనంద్ అధికారులను హెచ్చరించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వచ్చిన అర్జీలే మళ్లీ మళ్లీ వస్తుంటే ఆ అర్జీదారుని విచారించి, సమస్య పరిష్కరించలేదని విచారణలో తేలితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డిఆర్ఒ లవన్న, జడ్పీ సీఈవో కన్నమ నాయుడు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. సాంబశివారెడ్డి, డిఎంహెచ్ఒ డాక్టర్ పెంచలయ్య, ఇరిగేషన్ ఎస్ఈ కష్ణమోహన్, డిటిసి చందర్, బీసీ వెల్ఫేర్ అధికారి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ ఓ ఆనంద్

పశువుల సమగ్ర సమాచారం అందించండి

పశువులకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని మీ ఇంటికి వచ్చే విషయ సేకరణదారులకు అందించాలని కలెక్టర్ ఆనంద్ పశు పెంపకందారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా పశు సంవర్ధకశాఖ రూపొందించిన 21వ అఖిల భారత పశుగణన పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. పశు సంవర్ధకశాఖ జెడి కోటేశ్వరరావు, జడ్పీ సిఇవో కన్నమనాయుడు, డిఆర్ఒ లవన్న పాల్గొన్నారు.

ఘనంగా హర్ ఘర్ తిరంగా చేపట్టాలి

స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకుని గత కొన్ని రోజులుగా జిల్లాలో హర్‌ఘర్ తిరంగా పేరుతో ప్రతిరోజూ ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఆనంద్ చెప్పారు. సోమ వారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ఆయనను కలిసిన మీడియాతో మాట్లాడారు.

ఎస్‌పి కార్యాలయంలో..

'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ప్రజల నుంచి ప్రతి విజ్ఞప్తిని పరిశీలించి, సంబంధిత పోలీసు స్టేషన్ అధికారుల సహకారంతో పక్కాగా విచారణ చేపట్టి బాధితులకు చట్టప్రకారంగా న్యాయం చేస్తామని ఎస్‌పి జి.కృష్ణకాంత్ భరోసా ఇచ్చారు. సోమవారం నగరంలోని ఉమేష్‌చంద్రా కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరైన ఆయన మీడియాతో మాటా ్లడారు. అడిషనల్ ఎస్‌పి (అడ్మిన్) సిహెచ్ సౌజన్య , నగర డిఎస్‌పి శ్రీనివాస రెడ్డి , లీగల్ అడ్వైజర్ శ్రీనివాసులు రెడ్డి ,కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న ఎస్‌పి

హెచ్ఐవి నివారణకు 'మీకు తెలుసా' కార్యక్రమం

ప్రజాశక్తి-నెల్లూరు

న్యాకో ఆదేశాల మేరకు హెచ్ఐవిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు రెండు నెలల పాటు " మీకు తెలుసా " ప్రచార కార్యక్రమము నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టరు ఎం.పెంచలయ్య పేర్కొన్నారు. సోమవారం ఆయన డిఎంహెచ్ఓఒ కార్యాలయం ప్రాంతంలో ర్యాలీ నిర్వహించారు. ఎయిడ్స్ అండ్ లెప్రసీ విభాగం అధికారి డాక్టర్ ఖాదర్‌వల్లి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ర్యాలీని డిఎంహెచ్ఓ డాక్టరు ఎం.పెంచలయ్య జెండా ఊపి ప్రారంభించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టరు ఎం.పెంచలయ్య మాట్లాడుతూ హెచ్ఐవి, లైంగికంగా సంక్రమించే అంటువ్యాధుల (సెక్స్‌వల్లీ ట్రాన్స్‌మీటెడ్ ఇన్‌ఫెక్షన్ -ఎస్‌టిఐ) గురించి ప్రజల్లో అవగామన పెంపొం దించేందుకు రెండు నెలలపాటు " మీకు తెలుసా " "ఇంటెన్సిఫైడ్ ఐఇసి క్యాంపెయిన్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనాభాలో హెచ్ ఐవి , సుఖ వ్యాధులుల గురించి పరిజ్ఞానం, అవగాహన పెంపొందించండానికి, సురక్షిత పద్ధతులు పాటించడానికి నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఎక్కువ మంది హెచ్ ఐవి పరీక్షలు చేసుకునేందుకు ముందుకొచ్చేలా జిల్లాలో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. డిఎల్ఓ డాక్టరు ఖాదర్‌వల్లి మాట్లాడుతూ అనుమానం ఉన్నవారంతా సిగ్గు పడకుండా తప్పనిసరిగా రక్త పరీక్ష చేయిం చుకోవాలన్నారు. గ్రామ స్థాయిలో గ్రామ సభలు నిర్వహించి హెచ్ఐవి ఎలా సోకుతుంది, ఎలా నివారించ వచ్చు, వ్యాధి సోకినా వారి పట్ల ఎలా ప్రవర్తించాలనేదానిపై అవగాహన కల్పిస్తామన్నారు. రెడ్ రిబ్బన్ క్లబ్బుల ద్వారా విద్యార్థులు వారి స్నేహితులకు అవగాహనా కార్యక్రమాలు చేపడతామన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ,స్వచ్ఛంద సంస్థల సిబ్బంది పాల్గొన్నారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న డిఎంహెచ్ఒ

ఉపాధ్యాయ సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-నెల్లూరు :జాతీయ స్థాయిలో ఎస్‌టిఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సోమవారం నగరంలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయం ఎదుట ఎస్‌టిఎఫ్ఐ పతాకావిష్కరణ కార్యక్రమం సంఘం నాయకులు నిర్వహించారు. మిఠాయిలు పంచిపెట్టాఉ. సంఘం యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎన్. నవ కోటేశ్వరరావు, పూర్వ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబు రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిజి.వి. చలపతి శర్మ జిల్లా కార్యదర్శి నాగిరెడ్డి ,ఖాజావలి ,సురేంద్రబాబు, , రూరల్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంది సీనయ్య ,ఎస్‌కె. రియాజ్ ,వెంకటాచలం మండలం ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం , నగర అధ్యక్షులు నరసింహులు ఉన్నారు.

సిబ్బందికి సూచనలు చేస్తున్న సిఐ

రంగనాథన్‌కు నివాళి

ప్రజాశక్తి -ఉలవపాడు :ఉలవపాడు శాఖా గ్రంథాలయంలో కీర్తిశేషులు ఎస్.ఆర్ రంగనాథన్ చిత్రపటానికి నివాళి అర్పించారు. గ్రంథ పాలకుల దినోత్సవం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగనాథన్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆజాది కా అమత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో జాతీయ జెండాల ప్రదర్శన నిర్వహించారు. స్వాతంత్ర్య సమర యోధులను స్మరించు కున్నట్లు గ్రంథ పాలకుడు కోటేశ్వరరావు పేర్కొన్నారు. సెయింట్ పీటర్స్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

సైబర్ నేరాలపై అప్రమత్తం

ప్రజాశక్తి -ఉలవపాడు : కందుకూరు సి.ఐ కె వెంకటేశ్వర్ రావు ఉలవపాడు పోలీస్ స్టేషన్‌ను సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పోలీసు సిబ్బందితో సమావేశమై సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన ఉలవపాడు మండలం కరేడు గ్రామాన్ని సందర్శించారు. అక్కడ స్థానికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఐ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ సైబర్ మోసాలపట్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో ప్రజలు ఎలాంటి గొడవలకు పాల్గొనకుండా సామరస్యంగా మెలగాలని సూచించారు. ఆయన వెంటఉలవపాడు ఎస్ఐ బాజిరెడ్డి పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

విఆర్ డిగ్రీ కళాశాలను ప్రారంభించాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి- నెల్లూరు : ఉన్నత విద్యనభ్యసించే విద్యార్థులకు అనుకూలంగా నగరంలో ప్రభుత్వ డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసింది. సోమవారం తిక్కన ప్రాంగణంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు వెన్ను. నరేంద్ర నేతృతంలో కలెక్టర్‌ను కలిశారు.నరేంద్ర మాట్లాడుతూ నగర, రూరల్ ప్రాంతాల్లో ప్రతి ఏడాది 15 నుండి 20 వేల మంది వరకు విద్యార్థులు ఇంటర్ విద్యను పూర్తి చేసుకుని డిగ్రీ , ఇంజనీరింగ్ విద్య నభ్యసించేందుకు అర్హత పొందుతారన్నారు. నగరం, రూరల్ ప్రాంతంలో ఎక్కడా కూడా ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లేదన్నారు. విద్యార్థినులకు డికె కళాశాల ఒక్కటే దిక్కన్నారు. కో ఎడ్యుకేషన్ లేకపోవడంతో విద్యార్థులంతా ప్రయివేటు డిగ్రీ కళాశాలలో చేరుతున్నారన్నారు. నగరంలో ఏదైతే వందేళ్ల చరిత్ర కలిగిన వి.ఆర్ విద్యాసంస్థలకు సంబంధించినటువంటి వి.ఆర్ డిగ్రీ కాలేజీ మూసి వేస్తు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం విద్యార్థులకు తీరని నష్టం చేకూరు తుందన్నారు. ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి డి.చరణ్ కుమార్, నగర నాయకులు జీవన్,విష్ణు,రంజిత్ ఉన్నారు.

మాల మహానాడు జిల్లా అధ్యక్షులుగా చిన్నా..!

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు :మాలమహానాడు నెల్లూరు జిల్లా అధ్యక్షులుగా తోటపల్లి గూడూరు మండలానికి చెందిన టి చిన్నా ఎంపికయ్యారు. ఈ మేరకు ఆ సంఘం జాతీయ విభాగం అధ్య క్షులు వి.ఎ ల్. రాజు సోమవారం ప్రకటించారు. మూడేళ్లపాటు చిన్నా ఆ పదవిలో కొనసాగుతారని రాజు తెలిపారు. తనపై విశ్వాసంతో అధ్యక్ష పదవికి తనను ఎంపి క చేసిన మాలమహానాడు జాతీయ అధ్యక్షులు రాజుకు కతజ్ఞతలు తెలిపారు. చిన్నాకు పలువురు అభినందనలు తెలిపారు.

హర్.. ఘర్.. తిరంగా ర్యాలీ

ప్రజాశక్తి -కందుకూరు :ఆజాదీ కా అమత్ మహోత్సవాలు, హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా సహకార శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులు సోమవారం కందుకూరులో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఈ ర్యాలీ పోస్ట్ ఆఫీస్ సెంటర్ మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగినది. ర్యాలీ దారి పొడవునా విద్యార్థులు "హర్ ఘర్ తిరంగా" నినాదంతో మారమ్రోగింది. సహకార అధికారి శ్రీ కె.రావిచంద్రా రెడ్డి, ఉపవిభాగేయ సహకార అధికారి కె.వి.సుబ్బారావు, ఇతర సహకార సిబ్బంది, ఉన్నత బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి, డిప్యూటీ తహశీల్దార్లు వి.బ్రహ్మయ్య, కె.లక్ష్మీ ప్రసన్న, రెవెన్యూ శాఖ ఉద్యోగులు, పిడిసిసి బ్యాంక్ సిబ్బంది, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సిబ్బంది పాల్గొన్నారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న సబ్ కలెక్టర్ విద్యాధరి

జిజిహెచ్‌లో కొవ్వొత్తులతో ప్రదర్శన

ప్రజాశక్తి-నెల్లూరు

కలకత్తాలో వైద్యకళాశాలలో వైద్యురాలుపై చోటు చేసుకున్న అత్యాచార, హత్య ఘటనను నిరసిస్తూ జిజిహెచ్‌లో వైద్య విద్యార్థులు ప్రొఫెసర్లు కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన చేపట్టారు. మృతిచెందిన వైద్యురాలి సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వసుందర దేవి, సూపరింటిండెంట్ డాక్టరు సిద్దానాయక్, డిప్యూటి సూపరింటిండెంట్ ఎస్‌కె కాలేషా బాషా, వైస్ ప్రిన్సిపాల్, డాక్టరు గోవింద్, డాక్టర్ నరేంద్ర, డాక్టరు మునీర్, ఇతర వైద్య బోధన సిబ్బంది ఉన్నారు.

కారు బోల్తా ఇద్దరు మృతి

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని ఏర్పేడు జాతీయ రహదారిపై బూదవాడ సమీపంలోసోమవారం రోడ్డు ప్రమాదం జరిగింది. బ్రాహ్మణపల్లి టోల్ ప్లాజా సమీపంలోఉన్న డాబా హోటల్ నుండి భోజనం తీసుకొని వస్తుండగా అదుపు తప్పి కారు బోల్తా పడింది.ఈ ప్రమాదంలో శ్రీనివాసులురెడ్డి (25)అక్కడికక్కడే మృతి చెందగా, వెంకటేష్(20) కి తీవ్ర గాయాలయ్యాయి. ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు. కారు నడుపుతున్న వ్యక్తి సురక్షితంగా బయటపడ్డారు. శ్రీనివాసులురెడ్డికి భార్య ఇద్దరు చిన్నపిల్లలున్నారు.రోడ్డు ప్రమాదం జరిగిన సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన ప్రదేశానికి వెళ్లి పరిశీలించి మృతదేహా లకు పోస్టు మార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతులు బూదవాడగ్రామానికి చెందినవారు..కుటుంబ సభ్యులు బోరున విలపిస్తుండగా గ్రామంలో విషాద ఛాయాలు అలుముకున్నాయి.పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

నివాళులర్పిస్తున్న దృశ్యం

పలువురికి ఎంఎల్ఏ నివాళులు

ప్రజాశక్తి-కావలి.

కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి సోమవారం పలువురికి నివాళులు అర్పిం చారు. కావలి పట్టణం బాపూజీ నగర్ కు చెందిన గువ్వల సురేష్ మృతి చెందిన విషయం తెలుసుకున్న ఎంఎల్ఏ బాపూజీ నగర్ లోని వారి నివాసానికి వెళ్లి ఆయన భౌతికకాయాన్ని దర్శించి, పూలమాల వేసి నివాళులు అర్పించారు.. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు తటవర్తి రమేష్, తటవర్తి వాసు, మధన్ మోహన్ రెడ్డి, బొట్లగుంట శ్రీహరి నాయుడు, దేవరకొండ శ్రీను, ఆళ్ల శ్రీను, తదితరులు పాల్గొన్నారు..కావలి పట్టణం ముసునూరుకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు కండ్లగుంట మధు నాయుడు రవి నాయుడు తల్లికండ్లగుంట రత్నమ్మ మతి చెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ముసునూరు లోని వారి నివాసానికి వెళ్లి ఆమె భౌతికకాయాన్ని దర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు..కార్యక్రమంలో టీడీపీ నాయకులు బొట్లగుంట శ్రీహరి నాయుడు, లింగం మాల్యాద్రి, బిట్రగుంట వెంకట్రావు, భోగ్యం కిషోర్ రెడ్డి, మంద ప్రభాకర్, దేవరకొండ శ్రీను, ఆళ్ల శ్రీను, తదితరులు పాల్గొన్నారు..

ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలి

ప్రజాశక్తి-బిట్రగుంట.

వైన్ షాపుల్లో పనిచేస్తున్న కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని బోగోలు వైన్ షాప్ సూపర్వైజర్ ఖాదర్ ఖాన్ పేర్కొన్నారు. ప్రభుత్వం నూతన మద్యం పాలసీ పై ప్రైవేటీకరణ చేస్తున్నది వార్తలపై రాష్ట్ర వ్యాప్తంగా మద్యం షాపుల్లో పనిచేస్తున్న కార్మికులు నిరసనను కలెక్టర్లకు ,తహశీల్దారులకు అర్జీలను అందజేశారని ,అందులో భాగంగా బోగోలు మండల తహశీల్దార్ సురేష్ బాబుకు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు.వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 3600 మద్యం దుకాణాలను ఏర్పాటు చేసి అందులో పని చేసేందుకు 15 వేల మందికి ఉపాధి కల్పించారు . నూతన ప్రైవేట్ పాలసీని తీసుకొని వస్తే 15000 మంది జీవనోపాధి కోల్పోయి వారి కుటుంబాలు రోడ్డున పడతారని తెలిపారు. ప్రభుత్వ ఆదాయం పెంచేందుకు కరోనా సమయంలో కూడా ప్రాణాలు లెక్కచేయకుండా పనిచేశామని తెలిపారు. మద్యం షాపుల్లో పనిచేస్తున్న కార్మికులు 30 సంవత్సరాలు దాటి నందున ఏ ప్రైవేటు సంస్థల్లో పనికి తీసుకోరని, ప్రభుత్వమే కాంటాక్ట్ కింద తీసుకొని జీవన ఉపాధి కల్పించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్, ఎక్సేంజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రబాబు, కావలి శాసనసభ్యులు దగ్గుబాటి వెంకట కష్ణారెడ్డి విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైన్ షాప్ కార్మికులు వంశీకష్ణ ,హరీష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాప్రదాత, మానవతావాది డిఆర్

ప్రజాశక్తి-కావలి

డి.ఆర్. విశ్వోదయ సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం కావలి వెంగళరావు నగర్ లోని తమ కార్యాలయంలో డి.ఆర్ పేరుమీద 60 మంది నిరుపేదలకు 60 వేలు విలువ చేసే బియ్యం, వంటింటి సరుకులు, 60 రూపాయలు పంపిణీ చేశారు.కావలి మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీనివాస్ కిరణ్ ముఖ్య అతిథిగా మాట్లాడుతూ డి.ఆర్ గొప్ప మానవతావాది అని, విద్యాప్రదాత అని, వారు సమాజానికి చేసిన సేవలు అమూల్యమని అన్నారు. డి.ఆర్. మార్గంలో కళాశాలలు, సేవాకార్యక్రమాలునిర్వహిస్తున్న వినయకుమార్ రెడ్డి, విద్యాధర కుమార్ రెడ్డిలకుఅభినందనలు తెల్పారు.ఈకార్యక్రమంలోవిశ్వోదయ రెక్టార్ దొడ్లవినయ్ కుమార్ రెడ్డి, సేవాసమితి చైర్ పర్సన్ దొడ్ల లక్ష్మీ , డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి, జవహర్ భారతి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం నాయుడు,రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఆర్.మాలియాద్రి,తరుణ్ , పావని, సేవాసమితి సభ్యులు నల్లూరు రామకష్ణ ,సతీష్ సింగ్, రంగనాయకులు పాల్గొన్నారు. జెబి రిటైర్డ్ ప్రిన్సిపాల్ ఆర్.మాలియాద్రి తన భార్య లేట్ అపర్ణ పుట్టినరోజు సందర్భంగా వద్దులకుశాలువాలు,భోజనాలు ఏర్పాటు చేశారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కావలి

భగత్ సింగ్ గణేష్ యూత్ ఆధ్వర్యంలో కావలి పట్టణం లోని ఉదయగిరి బ్రిడ్జి సెంటర్లో నిర్వహించనున్న వినాయక చవితివేడుకలకు సంబందించిన పోస్టర్ ను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి ఆదివారం రాత్రి ఆవిష్కరించారు.ప్రజలకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా వేడుకలు నిర్వహించాలని ఎమ్మెల్యే తెలిపారు.ముఖ్య అతిధిలుగా పోట్లూరు శ్రీనివాసులు,పోతిగంటి అలేఖ్య,తటవర్తి రమేష్ పాల్గొని గణేష్ ఉత్సవాల పోస్టర్ని ఆవిష్కరించారు.వినాయక చవితి వేడుకలు ఏడు రోజులు పాటు అంగరంగ వైభవంగా జరుగుతాయని కమిటీ సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ గణేష్ యూత్ కమిటీ సభ్యులు మధుబాబునాయుడు,దేవరకొండ శ్రీను,సిద్దు,మనోహర్ యాదవ్,మధుసూదన్ రెడ్డి,సురేంద్ర పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న దృశ్యం

నూతన అంబేద్కర్ భవనం ప్రారంభం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్:మండలం, కోటపాడు గ్రామ ప్రజల అవసర నిమిత్తం అంబేద్కర్ సమావేశ మందిరాన్ని ప్రారంభించారు.ఈ సమావేశ మందిర ప్రారంభహోత్సవ కార్యక్రమానికి మహిమలూరు పంచాయతీ ప్రెసిడెంట్ శ్రీ పట్టెడ చంద్రశేఖర్ ముఖ్యఅతిధిగా విచ్చేసారు, వీరు దేవుని విగ్రహాలు పెట్టె గదిని రిబ్బను కత్తిరించి ప్రారంభించారు.అంబేద్కర్ సమావేశ మందిరాన్ని, మోడల్ స్కూల్ జూనియర్ కాలేజీ, ఎస్ పేట జువాలజీ ఉపాధ్యాయులు, శ్రీ గంధం వెంకట రామయ్య రిబ్బన్ కత్తిరించి ప్రార్సంభించారు.కార్యక్రమం లో గ్రామ ప్రజలు, వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన అభిమానులు, ప్రజా సంఘాల కార్యకర్తలు, స్వచ్ఛంద సంస్థల అధ్యక్షులు, అంబేద్కర్ ఇండియా మిషన్ కార్యకర్తలు పాల్గొన్నారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి దావా పెంచలరావు అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి, అంబేద్కర్ చేసిన సేవలను తెలిపారు.. కార్యక్రమంలో, సిద్ధం సుధాకర్ , అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ ఛైర్మెన్ శ్రీ గంధం వెంకట రామయ్యని శాలువాతో సన్మానించారు.

రైతులకు హక్కు పత్రాలివ్వాలని వినతి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రజా విజ్ఞప్తుల దినోత్సవం సందర్భంగా మర్రిపాడు మండలం పల్లవోలు తిక్కవరం గ్రామాల రైతులు ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారిణి ని కలిసి వినతి పత్రం సమర్పించారు.2014వ గౌరవనీయులు అప్పటి ఆర్థిక శాఖామాత్యులు మర్రిపాడు మండలం పల్లవోలు రెవెన్యూ విలేజ్ పరిధిలో ఉన్న భూమిలేని రైతులకు ఆ రెవెన్యూ గ్రామంలో అందుబాటులో ఉన్న సుమారు 500 ఎకరాలకు పైబడిన భూమిని అర్హత గల పేద రైతులకు పట్టాలుగా ఇచ్చేందుకు సిద్ధం చేశారు. అసైన్మెంట్ కమిటీ సమావేశం జరిగే లోపు ఎన్నికల నియమావళి వచ్చిన సందర్భంగా తయారైన పట్టాలను సంబంధిత రైతులకు ఇవ్వడం కుదరలేదు. అప్పటినుంచి వారి కేటాయించిన పొలాలను సాగు చేసుకుంటూ అనుభవించుకుంటూ ఉన్నారు రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి మరలా ఆత్మకూరు నియోజకవర్గానికి శాసనసభ్యునిగా ఎంపిక కావడం దేవదాయ శాఖ మంత్రిగా ఉండడం ఆ గ్రామ రైతులు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా నాయకులు చంద్ర రాజగోపాల్, మూలి వెంగయ్య, గంట లక్ష్మీపతి ఆధ్వర్యంలో ఆనం రామనారాయణ రెడ్డిని కలిసి అప్పుడు జరిగిన విషయాన్ని చర్చించి సంబంధిత రైతులకు న్యాయం చేయమని వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. గౌరవ మంత్రివర్యులు ఆత్మకూరు ఆర్డీఓ తో ఈ విషయానికి సంబంధించి పరిశీలించి సంబంధిత రైతులకు వారికి కేటాయించిన భూములకు సంబంధించిన హక్కు పత్రాలను ఇవ్వాలని తెలియజేశారు.ఈ విషయాలన్నింటినీ ఈరోజు ప్రజా విజ్ఞప్తుల దినోత్సవం సందర్భంగా ఆ గ్రామ రైతులు నెల్లూరు జిల్లా రైతు సంఘ నాయకులు మూలివెంగయ్య, గంట లక్ష్మీపతి, కృష్ణ ప్రసాద్ లతో కలిసి ఆర్డీవో తో సంప్రదింపులు తెలిపారు. ఆర్‌డిఒ విచారణ జరిపి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పలుచోట్ల శిక్షణ తరగతులు

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలోఎంపిడిఓ తోట వెంకట కృష్ణ కుమారి ఆధ్వర్యంలో సర్పంచ్ లకు, పంచాయతీ కార్యదర్శులకు మూడ్రోజులు శిక్షణ కార్యక్రమాలు సోమవారం నుంచి ప్రారంభమ య్యాయి.ఈ కార్యక్రమానికి జెడ్‌పిటిసి నాగేంద్ర హాజరయ్యారు.తొలుత గాంధీజీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళలు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరారు.అనంతపురం ఎంపిడిఓ మాట్లాడుతూ ఈ శిక్షణ సదస్సు మూడు రోజుల పాటు జరుగుతాయని తెలిపారు.ఈ శిక్షణ ముఖ్య ఉద్దేశం పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు, వీధి లైట్లు, పారిశుధ్యం వంటి అంశాలపై అవగాహనా కల్పించడమేనని పేర్కొన్నారు.కార్యక్రమంలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వరికుంటపాడులో సర్పంచులు ఉన్న దృశ్యం

ప్రజాశక్తి-సంగం

స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో సర్పంచులకు ,పంచాయతీ కార్యదర్శులకు మూడు రోజుల శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిఎల్‌పిఒ దాసర నారాయణ పాల్గొని పంచాయతీ అభివృద్ధిపై వారికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. గ్రామపంచాయతీ విధులు, బాధ్యతలు గురించి వారికి అవగాహన కల్పించారు. పారిశుధ్య నిర్వహణ వీధిలైట్లు, చెత్త సేకరణ తదితర వాటిపై సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గోపి, ఇఒపిఆర్‌డి అప్పాజీ ,సర్పంచులు ,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఉదయగిరి

మొదటి రోజు స్త్రీ శక్తి భవన్లో మూడు రోజులపాటు జరగనున్న మండల స్థాయి సర్పంచ్ కార్యదర్శుల శిక్షణలు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో డి.ఈశ్వరమ్మ మాట్లాడుతూ పంచాయతీల్లో శానిటేషన్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, జీపీడీపీ, వీధి దీపాల నిర్వహణ అంశాలపై కార్యదర్శులు, సర్పంచ్ లకు శిక్షణ ఇవ్వనున్నట్లు అమే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో పీ ఆర్ డి ఎన్ మల్లికార్జున సర్పంచ్ లు కార్యదర్శులు పాల్గొన్నారు.

పి.వి.రమణయ్యకు డాక్టరేట్

ప్రజాశక్తి-కావలి

కావలి ఆపద్బాంధవ సేవా ట్రస్ట్ కార్యాలయంలో ఇటీవల, అల్ ఇండియా కౌన్సిల్ అఫ్ హ్యూమన్, రైట్స్, హైదరాబాద్ ఆధ్వర్యంలో రవీంద్ర భారతి లో వివిధ విభాగాల్లో సేవలు అందించిన కావలి డివిజన్ పీఎంపీ అసోసియేషన్ అధ్యక్షులు పీవీ రమణయ్య కు దుస్సాలువ, మెమెంటోతో ఘనంగా సత్కరించి గౌరవ డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగింది. ఇటీవల కాళ హాస్టేలో యువతరం సేవా సమితి ద్వారా స్వచ్ఛంద సేవలలో చురుకుగా సేవలు అందించిన ఆపద్బాంధవ సేవా ట్రస్ట్ కావలి వ్యవస్థాపక అధ్యక్షులు, దామా మధుసూదన్ రావు, శ్రీమతి రాజ్యలక్ష్మి దంపతులకు, టైం టు హెల్ప్ సంస్థ అధ్యక్షులు, నందిపాటి రమేష్ లకు లిసేవా రత్న అవార్డు ప్రధానం చేసి ఘనంగా సత్క రించడంజరిగింది.ఈ నేపథ్యం లోకావలి డివిజన్ పీఎంపీ అసోసియేషన్, పలు స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు. అవార్డుగ్రహీతలను దుస్సాలువ, పుష్ప గుచ్ఛంతో ఘనంగా సత్కరించడం జరిగింది. కార్యక్రమంలో కావలి డివిజన్ పీఎంపీ అసోసియేషన్, వివిధ స్వచ్చేంద సంస్థల గౌరవ అధ్యక్షులు, ఖాదర్ బాషా ప్రియదర్శిని మహిళా మండలి, షేక్. ఖాదర్ బి, గుడ్ మెన్ ట్రస్ట్ బ్రహ్మయ్య, ఘంటసాల రామచంద్రయ్య,గ్రామీణ వైద్యులు, ఒట్టూరు మస్తానయ్య, కె.శుభాష్, చంద్ర బోస్, రాధయ్య, శారద, తదితరులు పాల్గొన్నారు.

డిబిఎస్‌లో ఘనంగా అంతర్జాతీయ యువజన దినోత్సవం 2024

ప్రజాశక్తి-కావలి.

డిజిటల్ ఆవిష్కరణలలో యువతదే కీలక పాత్ర అని డి .బి .ఎస్ ఇంజినీరింగ్ కళాశాల కరెస్పాండెంట్ దామిశెట్టి.సుదీర్ నాయుడు పేర్కొన్నారు. సోమవారం డి.బి.ఎస్. ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో అంతర్జాతీయ యువజన దినోత్సవంఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కళాశాల కరెస్పాండెంట్ దామిశెట్టి.సుదీర్ నాయుడు మాట్లాడుతూ ఈ యువజన దినోత్సవం మొదటి వేడుక ఆగస్ట్.12.2000.నఐక్య రాజ్యసమితి అధికారికంగా జరిపింది. ఇది యువత సమస్యల పై అవగాహన పెంచడానికి వారి హక్కుల కోసం వాదించడానికి మరియు సామాజిక అభివద్ధిలో వారి చురికైన భాగ్యస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి ఇది మంచి పరిణామని తెలియజేశారు. యువత సమస్యల పరిష్కారం కోసం సెమినార్లు, వర్క్ షాప్ లునిర్వహించాలని సూచించారు. యువత రేపటి ప్రపంచానికి రూపశిల్పులని తెలియజేసారు. యువత దేశ అభివద్ధిలోసాంకే తిక విజ్ఞానాన్ని వినియోగించడం లోకీలకపాత్ర పోషిస్తుందని తెలి పారు.కళాశాల ప్రిన్సిపల్ డా.టి.వి.రావు మాట్లాడుతూ యువత కలలు మెరుగైన ప్రపంచానికి బ్లూప్రింటు్ల వంటివి అన్నారు.అని మరియు సంకల్పం, అభిరుచుతో యువత పర్వతాలను కదిలించవచ్చు అని వర్ణించారు.కార్యక్రమములో కళాశాల ఎ .ఓ. జి. రమేష్ బాబు, అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-కావలి

స్థానిక కాపు, బలిజ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం 45 ఏళ్ళ నిండిన ఒంటరి మహిళలకు చీర, టవల్, దుప్పటి చొప్పున 30 మందికి పంపిణీ చేశారు.1 నుండి 7వ తరగతి చదివే పేద విద్యార్థులకు ఒక్కొక్కరికి రు. 2 వేలు, చొప్పున స్కాలర్ షిప్ లను అందజేశారు.ఈసందర్భం గా సంఘం అధ్యక్షులు తోట వెంకట శేషయ్య మాట్లాడు తూ,గత నెలలో గూడూరు నియోజకవర్గం చిల్లకూరు మండలం చింతవరం గ్రామంలో జిల్లాపరిషత్ హైస్కూల్ లో 10వ తరగతిలో 90% మార్కులు సాధించిన 10 మంది విద్యార్థులకు రు. 10 వేలు, చొప్పున ప్రతిభా పురస్కారాలను అందజేశామని తెలిపారు.డిసెంబర్ నెలలో కావలిలో అన్ని పాఠశాలలలో 80% మార్కులు సాధించిన విద్యార్థులకు ఒక్కొక్కరికి రు.3 వేలుచొప్పున,పి.జి.విద్యార్థులకు ఒక్కొక్కరికి రు. 6 వేలు చొప్పున 150 మంది పేద విద్యార్థులకు 5 లక్షల రూపాయలు స్కాలర్షిప్ ఇచ్చుటకు కార్యక్రమాన్ని రూపొందించామని తెలిపారు.2025,జనవరి 1 వ తేదీన 20 మంది పేద ఒంటరి మహిళలకు ఒక కట్ట బియ్యం అందించే ప్రక్రియ చెప్పడతామని తెలిపారు.

దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

సిఐ గంగాధర్ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు సిఐగా నూతనంగా బాధ్యతలను స్వీకరించిన గంగాధర్ రావును ఆత్మకూరు పట్టణ సీనియర్ టీడీపీ నాయకులు చల్లా రవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయనను శాలువాలతో సత్కరించి పూలబొకేలను అందజేశారు. సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు తాము సైతం సహకారం అందిస్తామని పేర్కొన్నారు. సిఐను కలిసిన వారిలో కౌన్సిలర్లు మాదాల శ్రీనివాసులునాయుడు, షేక్ గౌస్ బాషా, గంధళ్ల వేణు, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు కొత్తపల్లి రమేష్, మాజీ వార్డు సభ్యులు కముజుల ప్రసాద్ రెడ్డి, నాయకులు నలిశెట్టి శ్రీనివాసులు, అంబటి నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు,చల్లా మోహన్ రెడ్డి,సయ్యద్ మున్నా,షేక్ నాయబ్, షేక్ ముజీబ్, పెట్టె అనిల్, ఓంకార్, జి. వెంకటేష్, సిహెచ్ మనోహర్, ఎన్ మహేంద్ర, హాజరాత్ తదితరులున్నారు.

సన్మానిస్తున్న దృశ్యం

తహశీల్దారును కలిసిన జనసేన నాయకులు

ప్రజాశక్తి-బిట్రగుంట

కావలి నియోజకవర్గం జనసేన ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ మండల అధ్యక్షులు తిరుమల శెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో జనసేన కమిటీ సభ్యులు సోమవారం బోగోలు మండల తహశీల్దార్ ఎం సురేష్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మాట్లాడుతూ బోగోలు మండల పరిధిలోని కొన్ని సమస్యలపై చర్చించడం జరిగిందని, దానికి వారు సానుకూలంగా స్పందించి తగిన సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షుడు గంపాల కార్తీక్, కార్యదర్శులు అమిరిశెట్టి హరీష్, కొండూరు శివప్రసద్, నాయకులు కొమరి ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

బండ లాగుడు పోటీలు

ప్రజాశక్తి-బిట్రగుంట

.బోగోలు మండలం, ముంగమూరు గ్రామంలో శ్రీ పోతురాజు సహిత శ్రీ పోలేరమ్మ తల్లి గ్రామోత్సవం సందర్భంగా ఒంగోలు జాతి రాష్ట్రస్థాయి ఎద్దుల ప్రదర్శన, బండ లాగుడు పోటీలు సోమవారం ఘనంగా గ్రామస్తులు నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పాల్గొని పోటీలను ప్రారంభించారు. గ్రామానికి విచ్చేసిన ఆయనకు స్థానిక నాయకులు, ఘన స్వాగతం పలికారు . ఈ సందర్భంగా దగ్గు మాటి వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాల్సిన అవసరం, నేటి తరానికి తెలియజేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, మండల స్థాయి నాయకులు ,కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



బండలాగుడు కార్యక్రమంలో ఎంఎల్ఏ

పబ్లిక్ నోటీసు

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, కొండాపురం మండలం, సాయిపేట మజరా వెల్లటూరువారిపాలెం గ్రామం, ప్రస్తుతం కందుకూరు పట్టణంలోని 7వ వార్డు, కోవూరు రోడ్డు, సాయినగర్ కాపురస్తుడైన **ఏకాంబరం గంగయ్య** గారి కుమారుడు **మల్లికార్జున** అను నా కక్షిదారుడు ఇచ్చిన సంజాయిషీ మేరకు ఇచ్చుచున్న పబ్లిక్ నోటీసు.

నా క్లయింటు ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్థిని రాళ్ళపాడు గ్రామ వాస్తవ్యులైన **కలికివాయి మాలకొండయ్య** గారి కుమారుడు **వెంకటేష్** మరియు **కరేటి సుబ్బయ్య** గారి కుమారుడు **మాధవరావు** గార్ల వద్ద కొనుగోలుచేసి కందుకూరు సబ్ రిజిస్ట్రారు ఆఫీసు నందు **తే03-02-2022**దిన రిజిష్టరు **విక్రయ దస్తావేజు నెం.581/2022** గా తన పేరిటకు రిజిష్టరు చేయించుకొని,తదాది సర్వ సంపూర్ణ హక్కు భుక్తములతో అనుభవించు చున్నాడు. సదరు విక్రయ సమయంలో సదరు విక్రయ దస్తావేజునకు సంబంధించిన లింకు డాక్యుమెంట్లు అనగా రిజిష్టరు **విక్రయ దస్తావేజు నెం.1622/2012 తే04-05-2012**దిన మరియు రిజిష్టరు **విక్రయ దస్తావేజు నెం.1693/2012, తే10-05-2012**దిన నా క్లయింటునకు సదరు **కలికివాయి వెంకటేష్** మరియు **కరేటి మాధవరావు** గార్లు ఇచ్చియున్నారు. నా క్లయింటు **ఏకాంబరం మల్లికార్జున** కందుకూరు పట్టణము నందు గల సాయి నగర్‌లోని తన ఇంటి వద్ద నుండి మోటారు సైకిల్ పైన కందుకూరు పట్టణంలోని పోస్టాఫీసు సెంటర్‌కు వచ్చు సందర్భంలో సదరు రెండు లింకు డాక్యుమెంట్లలోని ఒక రిజిష్టరు **విక్రయ దస్తావేజు నెం. 1693/2012** పోయినది. సదరు విషయమై కందుకూరు పట్టణ పోలీస్ స్టేషన్ నందు రిపోర్టు ఇవ్వగా సదరు పోలీసువారు సదరు రిజిష్టరు డాక్యుమెంటు దొరకటం సాధ్యం కాదని **తే07.08.2024**దిన నా క్లయింటు పేరిటకు సర్టిఫికేట్ మంజూరు చేసియున్నారు. సదరు నా క్లయింటు **ఏకాంబరం మల్లికార్జున** గారు ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్థిని కందుకూరు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మెయిన్ బ్రాంచ్ నందు తనఖాగా వుంచి లోను తీసుకొనుటకు ప్రయత్నించుచున్నాడు. కావున సదరు పై తెలియజేసిన రిజిష్టర్ దస్తావేజు ఎవ్వరికైనా దొరికనట్లయితే నాకు గానీ, నా క్లయింటునకు గానీ ఇవ్వవలెను. అదే విధంగా సదరు నా క్లయింటు షెడ్యూలు దాఖలా ఆస్థిని తనఖాగా ఉంచి సదరు బ్యాంకు నందు తీసుకొనబోవు లోను విషయమై ఏమైనా అభ్యంతరములు ఉన్నచో ఈ దినము మొదలు మూడు రోజులు లోపు తెలియజేయవలెను. లేనిచో ఎటువంటి అభ్యంతరములు మరియు ఆక్షేపణలు లేని నిర్వివాదమైన ఆస్థిగా ధృవీకరించబడును.

షెడ్యూలు

ప్రకాశం జిల్లా, (ప్రస్తుత శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా) మార్కాపురం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్ (ప్రస్తుతం నెల్లూరు రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్) - కందుకూరు సబ్ డివిజన్ మరియు సబ్-రిజిస్ట్రేషన్- కందుకూరు మునిసిపాలిటీ మరియు పట్టణం -కందుకూరు గ్రామ సర్వే నెం.289/1సి10 లోని య1.58 సెంట్లకు సరియగు కందుకూరు పట్టణం నందలి 24వ వార్డు, 9వ బ్లాకున్నూ, డోర్ నెం.24-9-109/2 రు గల ఇంటికి సమీపమున నా క్లయింటునకు హక్కుగల నెం.104 రు ప్లాటు ఖాళీ స్థలమునకు **హద్దులు: తూర్పు:** నెం.105 ప్లాటులోని స్థలము, ఈ దిశకొలత 35 అడుగులు, **దక్షిణం:** నెం.103 ప్లాటులోని స్థలము, ఈ దిశకొలత 61 అడుగుల 9 అంగుళాలు, **పడమర :** రాకపోకలకుగాను, వదలబడియున్న 18 అడుగుల వెడల్పు గల బజారు, ఈ దిశకొలత 35 అడుగులు, **ఉత్తరం:** రాకపోకలకు గాను వదలబడియున్న 10 అడుగుల వెడల్పు గల బజారు, ఈ దిశకొలత 61 అడుగుల 9 అంగుళాలు, ఈ హద్దులలోని సదరు కొలతల ప్రకారం 2161 చ.అ. లు లేక 240 చదరపు గజాలు లేక 201.6 చదరపు మీటర్లు లేక 30 గదుల విస్తీర్ణము గల స్థలమునకు ఇందుకు చెందిన యావత్తు ఈజుమెంటరీ మరియు కష్టమరి హక్కులతో సహాన్నూ.

కందుకూరు
తేది: 13-08-2024

ఇట్లు
యం.మల్లికార్జున రావు, బి.కాం., బి.ఎల్.,
న్యాయవాది, కందుకూరు.

పోలీసులకు ఫిర్యాదు

ప్రజాశక్తి -వరికుంటపాడు

మండలంలోని విరువూరు లో మద్యం దుకాణాలు జోరుగా సాగుతున్నాయి.రాత్రి పగలు తేడా లేకుండా 24గంటలు మద్యం అమ్మకాలు చేస్తున్నారు.మద్యం ప్రియులు తాగి ఇళ్ల వద్ద రభస చేస్తున్నారు.డాబా హోటల్, టిఫిన్ అంగళ్లు, కూల్ డ్రింక్ షాప్ లను వేదికగా చేసుకొని నిర్వాహకులు బెల్టు షాపులను నిర్వహిస్తున్నారు.అటుగా వెళ్లాలి అంటే మహిళలు భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది.గతంలో కూడా అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదు.ఇప్పుడు ప్రస్తుతం మహిళలు ఫిర్యాదు చేశారు.ఇప్పుడు కూడా నిర్లక్ష్యం వహిస్తే ఉన్నత అధికారులు దృష్టికి తీసుకు వెళ్తామని ఆ మహిళలు వాపోయారు. పోలీస్ స్టేషన్లో ఎస్ఐ తిరపతయ్య కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మాలేం వంశీ, ఆలేటి భాను కుమార్, గడం వెంగల రెడ్డి, హరీష్, తెలుకుట్ల శివ, మహిళలు పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేస్తున్న దృశ్యం

రూ.30వేలు అందజేత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల మృతి చెందిన కుటుంబ సభ్యులకు శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, నిత్యా అన్నదాత శ్రీ కంచి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి రూ .10, వంతున మొత్తం 30 వేలు నగదును దాతృత్వం చేశారు.గత కొన్ని నెలలుగా ఆత్మకూరు పట్టణంలో మృతి చెందిన ప్రజలకు, వారి కర్మకాండల ప్రక్రియ కోసం నిత్యాన్నదాత ,శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత శ్రీ కంచి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మృతి చెందిన కుటుంబ సభ్యులకు చేస్తున్న రూ.10, ఆర్థిక సహాయం కార్యక్రమం ఆత్మకూరు పట్టణంలో నిర్విరామంగా కొనసాగుతుంది.సోమవారం 18 వ వార్డు పరిధిలోని సయ్యద్ అన్సర్ బాషా . 22 వ వార్డు పరిధిలోని శానంపూడి ఒబమ్మ 23 వార్డు పరిధిలోని గంగవరపు చవడయ్య, ఇటీవల కాలంలో మృతి చెందారు.ఈ కుటుంబాలను ప్రత్యక్షంగా పరామర్శించిన నిత్యాన్నదాత శ్రీ కంచి పరమేశ్వర్ రెడ్డి ఒక్కొక్కరికి రూ 10 వంతున మొత్తం రూ..30వేలు దాతృత్వం చేశారు.

వరికుంటపాడు తహశీల్దార్‌గా సయ్యద్

ప్రజాశక్తి-వరికుంటపాడు

వరికుంటపాడు తహశీల్దార్ గా షేక్ మహ్మద్ హుస్సేన్ సోమవారం బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్నాడు జిల్లా సత్తెనపల్లి ఆర్డీఓ కార్యాలయంలో ఏఓ గా బదిలీ పై వరికుంటపాడుకు వచ్చినట్లు తెలిపారు.ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ తన వంతు కృషి చేస్తానని తెలిపారు.రెవెన్యూ సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు.

పొగాకు బేళ్లు కొనుగోలు

ప్రజాశక్తి-మర్రిపాడు:మండలంలోని డిసి పల్లి పొగాకు వేలం కేంద్రానికి పలు గ్రామాలకు చెందిన రైతులు 1084పొగాకు బేళ్లను వేలం కేంద్రానికి తీసుకువచ్చారు.వీటిలో 909పొగాకు బేళ్లను పలు కంపెనీలకు చెందిన వ్యాపారస్తులు కొనుగోలు చేశారు. వివిధ కారణాలతో 148పొగాకు బేళ్ళను తిరస్కరించారు.వీటిలోఎన్ఎస్ 41ఎన్ బి 92,సిఆర్ 14 బిఆర్ 01ఉన్నాయి.అధిక బరువుతో ఉన్న 27పొగాకు బేళ్ల ను తిరస్కరించారు. కిలో పొగాకు గరిష్టధర358 కనిష్ట ధర 204 రూపాయలు. సగటు ధర312.09నమోదు కాగా , వేలం లో 12మంది కంపెనీ వ్యాపారస్తులు పాల్గొన్నారని వేలం నిర్వహణాధికారి రాజశేఖర్ తెలిపారు.

తప్పిన ప్రమాదం.

ప్రజాశక్తి మర్రిపాడు..మండలం పెగళ్లపాడు ఎస్సీ కాలనీలో ఇళ్ల ముందు విద్యుత్ తీగలు తెగిపడడంతో ప్రమాదం తప్పింది.. గతంలో ఇలాగే తీగలు తెగిపడిన సంఘటన మరువక ముందే మరోసారి జరగడంతో కాలనీ వాసులు భయాందోళన చెందుతున్నారు.కాలనీలో ఇళ్ళముందు పెద్దలు పిల్లలు ప్రతినిత్యం తిరుగుతుండడంతో ఏక్షణం ఏమి జరుగుతుందోనని భయపడుతున్నారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇలా జరుగుతున్నాయని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి దెబ్బతిన్న చోట విద్యుత్ లైన్లకు మరమ్మత్తులు చేపట్టాలని కోరారు.

సీనియర్లకు అవకాశం ఇవ్వాలి

ప్రజాశక్తి-అనంతసాగరం: రాష్ట్ర ఫ్యాప్టో నాయకత్వ పిలుపు మేరకు వర్క్ అడ్జస్ట్ మెంట్ కౌన్సిలింగ్ ను బాయ్ కట్ చేస్తున్నట్లు మండల ఫ్యాప్టో నాయకత్వం మండల విద్యావనుల కేంద్రంలో సోమవారం ఎంఇఒ 1 జానకిరాం కు మెమోరాండం అందజేశారు.ఈ సందర్భంగా వద్దిబోయిన వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలు సూచించిన అంశాలను పరిగణనలోకి తీసుకుని కౌన్సిలింగ్ ప్రక్రియ జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

తహశీల్దార్ ను కలిసిన కూటమి నాయకులు..

ప్రజాశక్తి-మర్రిపాడు: మండలనూతన తహశీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన జె స్వప్న ను మండల జనసేన, టీడీపీ కూటమి నాయకులు ఓరుగంటి ప్రమీల మర్యాదపూర్వకంగా కలసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ప్రధానంగా భూసమస్యలు పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కే ప్రసాద్, నరేష్, చిలపం బాలయ్య, తిరుమలశెట్టి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి గంటా అంజి, కే నరేష్, వెంకటేష్ వెంకటరమణ పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **NAYUDU SYAMSUNDAR RAO** (Old Name) son of NAYUDU VENKATA SWAMI resident of D.No.11-31-50, Near Kalyana Mandapam, Pullareddy Nagar, KAVALI Town, SPSR Nellore. Dist. A.P. hereby declare that I have changed my name as

NAYUDU SYAM SUNDAR

(New Name)

hereafter call all purpose in future